# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 27 ఆగస్టు, 2025 పేజీలు : 08


## శాంతియుత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**సోదర భావం, శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతి, సమన్వయ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని జిల్లా యంత్రాంగం అన్ని పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని అన్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా భక్తులకు సూచించారు. ప్రజలందరూ యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండుగను, నవరాత్రులను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలు ప్రతిష్ఠ లో విద్యుత్ ప్రమాదాలు వాటిల్లకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు. వర్షం వల్ల విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం.... పర్యావరణాన్ని కాపాడుదాం



### ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట:** మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళశారం దాత చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో దొంతి గ్రామంలో మట్టి వినాయకులను ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగురంగుల రసాయనాలతో తయారుచేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణం దెబ్బతినొద్దని, రసాయన వినాయకుల నిమజ్జనంతో చెరువులు, కుంటలలోని నీరు కలుషితం కావద్దనే ఒక మంచి ఆలోచనతో గత నాలుగైదు సంవత్సరాల నుంచి శ్రీనివాస్‌గుప్తా మట్టి వినాయక విగ్రహాలను అందించడమే కాకుండా పూజ సామాగ్రిని కూడా అందిస్తూ అందరి మన్ననలు పొందారని అన్నారు. గ్రామస్థులకు మరిన్ని సేవలను అందించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పబ్బరమేశ్‌గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, ఆత్మకమిటి మాజీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ లాయక్, హనుమంత్‌రెడ్డి, భిక్షపతిరెడ్డి, నాగేశ్వర్‌రావు, రాజశేఖర్‌గౌడ్, జగజీవన్‌రెడ్డి, వంజరి రాహుల్, మాజీ సర్పంచ్‌లు చంద్రకళశ్రీశైలంయాదవ్, సోము అశోక్, కన్నారం దుర్గేశ్, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మికుమార్, చింత స్వామి, సంతోష్‌కుమార్, నర్సింలు, అనిత తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### క్షేత్ర స్థాయిలో నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ హైమావతి..



**ప్రజాపక్షం/సిద్దిపేట:**ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు.మంగళవారం జిల్లాలోని నారానహరావుపేట మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను క్షేత్రం స్థాయిలో పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు వచ్చి క్యాప్చర్ చేయగానే నిధులు మీ ఖాతాలో జమవుతాయని తెలిపారు.లబ్దిదారులు బ్యాంకింగ్ ప్రక్రియలో ఏలాంటి సాంకేతిక సమస్యలు తలలెత్తకుండాకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.మిగతా ఇండ్లను గ్రౌండింగ్ చేయాల ని ఎంపిడివో శ్రీనివాస్‌ను ఆదేశించారు.డ్రైడే కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ప్రతి మంగళ,శుక్ర వారాల్లో డ్రైడే నిర్వహించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించాలని ఆదేశించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు.వైద్యాధికారి సెలవులో ఉండగా డిఎంహెచ్‌వోను ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.సమయానికి విధులకు హాజరు కాని సిబ్బందికి అబ్సెంట్ వేసి నెల వేతనంలో ఒక రోజు వేతనాన్ని కట్ చేయాలని డిఎంహెచ్‌వోను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అన్నారు.వీరి వెంట వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**వరంగల్ నగరంలోని భద్రకాళి దేవాలయంలో కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణా, హైదరాబాదు గారి ఆదేశముల మేరకు పర్యావరణ ని యంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) వారి సౌజన్య ంతో ఈ రోజు ఉదయం దేవాలయమును సందర్శించిన భక్తులకు మట్టితో చేసిన గణపతి ప్రతిమలు ఈఓ రామల సునీత, అ ర్చకులు, సిబ్బంది వితరణ చేశారు. కమీషనర్, దేవాదాయ శా ఖ వారి ఉత్తర్వుల ప్రకారం భక్తుల కాలక్షేపమునకు దేవాలయములో గడ్డం సుదర్శన్ బృందం గరుడాచల నాటకం చెంచుల క్ష్మి చిందు యక్షగాణం ప్రదర్శించారు. అనేక మంది భక్తులు వీ క్షించారు. ఈ రోజు పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ అ మ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. దేవాలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు



### కలెక్టర సత్యశారద ఆదేశం

ఎంజిఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజిఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ,

వివరాలు మెయిన్‌లో...

# ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతుల పంపిణీ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పంపిణీ చేసిన మట్టి గణపతులను ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జులైవాడలో విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన గణపతులను పూజించి నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. దీనిని నివారించడానికి గాను ప్రజలందరూ మట్టి గణపతులను పూజించే విధంగా ప్రజల్లో చైతన్యం కలిగించాలని ఆయన విద్యార్థులను కోరారు. నవరాత్రులలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను ప్రతిష్ఠిద్దాం

### టీఎన్‌జిఓస్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ టీఎన్‌జిఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని టీ ఎన్ జి ఓస్ భవన్ వద్ద వినాయకుని మట్టి విగ్రహాలను ఉద్యోగులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలుగకుండా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని విగ్రహాలను ప్రతిష్టించుకొని పూజలు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కోశాధికారి పనికెల రాజేష్,జిల్లా నేతలు సురేష్ ,రాజేష్ ఖన్నా,అశోక్, ,పృథ్వి,శ్రీనివాస్,సునీత, రాజేశ్వర్ రెడ్డి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు

### వ్యవసాయ అధికారి ఎం శైలజ

**ప్రజాపక్షం/వెంకటాపూర్:**వెంకటాపూర్ మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ కింద 50 శాతం సబ్సిడీ పై 2025– 26 సంవత్సరానికి గాను బ్యాటరీ స్ప్రేయర్లు, పవార్ స్ప్రేయర్లు, బండ్ ఫార్మర్, సీడ్ డ్రిల్, రోటవేటర్, పవర్ వీడర్, స్ట్రా బెయిలర్లు మంజూరైనట్లు వ్యవసాయ అధికారి ఎం. శైలజ తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ యాంత్రీకరణలో లబ్ధి పొందని వారికి ప్రదాన్యత ఇవ్వడం జరుగుతుందని, రైతులు వారి పట్టా పాసబుక్, ఆధార్, ఫోటో, దరఖాస్తు ఫారం సంభందిత ఎఇఒకి ఇవ్వాలని సూచించారు.తరువాత లబ్ది దారులు సంబందిత కంపెనీ పేరు పైనా డీడీ తీ యాల్సి ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

# యూరియా కుంభకోణానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం

### నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/ వరంగల్ :** రాష్ట్రంలో యూరియా కుంభకోణానికి పాల్పడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వమని, రైతుల సమస్యలు విస్మరించి, రాజకీయ యాత్రలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. వరంగల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ ధర కంటే అధిక ధరకు నానో యూరియా అమ్ముతూ రైతులను ఆర్థికంగా దోచుకుంటున్నారని విమర్శించారు. యూరియా అడిగిన రైతుల పైన పిడిగుద్దులతో కాంగ్రెస్ దండ యాత్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులకు రూ.1267 కోట్ల బోనస్, ఉమ్మడి వరంగల్ జిల్లాలో రూ. 262 కోట్ల బోనస్ ఎగవేసి, బోగస్ యాత్రలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో చెప్పిన రుణమాఫీ, కౌలు రైతులు ,రైతు కూలీలకు ఇచ్చిన హామీలపైన, ఎగబెట్టిన రైతు భరోసా పైన ఎందుకు ప్రస్తావించడం లేదన్నారు.యూరియా కొరత పైన ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రిని ఎందుకు నిలదీయడం లేదన్నారు. క్యూలైన్లలో నిలబడే వేలమంది రైతులు నిజంగా బిఆర్ఎస్ పార్టీ రైతులే అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీకి డిపాజిట్లు కూడా రావన్నారు. రైతులకు, రైతుకూలీలకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఎగవేసి కాంగ్రెస్ పార్టీ బోగస్ యాత్రలు చేస్తుందన్నారు. యూరియా కొరత కాంగ్రెస్ పార్టీ సృష్టించిన కృత్రిమ కొరత మాత్రమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కోసం లైన్‌లలో ఎందుకు నిలబడటం లేరని, వారికి యురియాతో పని లేకుండానే పంటలు పండిస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో, జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును చేపట్టి పూర్తి చేయలేదు, ఒక్క ఎకరానికి అదనంగా సాగునీరు అందివ్వలేని ఆసమర్థ కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వానికి ఎలాంటి యాత్రలు చేసే అర్హత లేదన్నారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగాఉండాలని పిలుపునిచ్చారు.

# పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం



**ప్రజాపక్షం/ వరంగల్ :** పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు, గొప్ప కమ్యూనిస్టు యోధుడు ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లాకార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. ఖిల్లా వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో శివనగర్ ఎస్‌సి హాస్టల్లో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ నైతిక విలువలకు కట్టుబడిన మహోన్నత వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్, లడ్డు, వినయ్, రాకేష్, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేటలో....**

పీడిత పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవ యోధుడు సురవరం సుధాకర్ రెడ్డిఅని, సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థ సారథి అన్నారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ఆర్ ఓకేషనల్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్థ సారథి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని, 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని, తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బానోతు స్టాలిన్, పాలక పవన్, భూక్య రాకేష్, పిట్టల అజయ్, కొలువురు బన్నీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** అర్హులందరికి రేషన్ అందించడం జరుగుతుందని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ కు చెందిన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డుల వేముల సాంబయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడ ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, పిల్లలు జన్మించిన తర్వాత అర్హులైన రేషన్ కార్డులలో పిల్లలను చేర్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే గాని అవకాశం రాలేదు అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డులో పిల్లలు లేని వారి పేర్లను చేర్చే కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద, బడుగు, బలహీన, మైనార్టీ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, రేషన్ డీలర్ శశిరేఖ, చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కళ్లపల్లిని సన్మానించిన సిపిఐ వరంగల్ జిల్లా నాయకులు



**ప్రజాపక్షం/ వరంగల్ :** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రెండవ సారి ఎన్నికైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావును సిపిఐ వరంగల్ జిల్లా నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. సిపిఐ రాష్ట్ర నాల్గొవ మహాసభలు మేడ్చల్ జిల్లాలో ఈ నెల 20 నుండి 22 తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించగా ఈ మహాసభలలో తిరిగి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా శివనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో వరంగల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్‌కే బాష్ మియా ఆధ్వర్యంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావుకు పూల బోకే అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ గణపతి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** వరంగల్ జిల్లా నర్సంపేట కు చెందిన మైక్రో ఆర్టిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామోజు జయకుమార్ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించాలంటూ గత పదిహేడు సంవత్సరాలగా విభిన్నమైన సూక్ష్మ గణపతులను తయారు చేసి ప్రజలను జాగృతం చేస్తున్న క్రమంలో ఈ సంవత్సరం రెండు అంగుళాల కన్న తక్కువ పరిమాణంలో సైనికుని రూపంలో సింధూరం రంగు టోపిని ధరించి భారత త్రివర్ణ పతకాన్ని ఎగురవేస్తున్న సిందూర్ గణపతిని, బ్రహ్మోస్ క్షిపణిని చేత బూనినట్టుగా మట్టితో చేసి వాటర్ కలర్స్‌తో తీర్చిదిద్దారు. ఈసందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ ప్రజలందరిని ఆ దేవదేవుడు చల్లగా చూడాలని వేడుకుంటున్నట్లు అందరు మట్టి గణపతులనే పూజించాలని కోరారు.

# మట్టి వినాయకులనే పూజిద్దామంటూ ఓ చిన్నారి వినూత్న ప్రచారం




**ప్రజాపక్షం/నర్సంపేట :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయకులను పూజించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించాలని నర్సంపేట పట్టణానికి చెందిన చిన్నారి కాసుల వివేకాదిత్య వినూత్నంగా స్కేటింగ్ చేస్తూ అవగాహన కల్పించారు. రోజురోజుకు పెరిగిపోతున్న ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులని పూజించి రసాయనాల వాడకం తగ్గించాలని, ఈ సందర్భంగా అందరినీ చైతన్య పరుస్తున్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ చిన్నారి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### ప్రధానోపాధ్యాయులు స్వరూప



**ప్రజాపక్షం/ నర్సంపేట:** పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రధానోపాధ్యాయులు స్వరూప కోరారు. మంగళవారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలలో మట్టితో వినాయకులని విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా సర్వరూప మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. రసాయనాలతో చేసిన వినాయకుడి ప్రతిమల వల్ల పర్యావరణం కలుషితమవుతుందన్నారు. జీవవైవిధ్యానికి నష్టం చేయని మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# విత్తన గణపతుల పంపిణీ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా విత్తన గణపతుల మట్టి విగ్రహాలను వనప్రేమి అవార్డు గ్రహిత గోక రామస్వామి పంపిణీ చేశారు. గత 40 సంవత్సరాలుగా ఏకశిల పాఠశాల విద్యార్థులతో మట్టి విగ్రహాలు చేయించి ఉచితంగా పంపిణీచేయడం జరుగుతుందని, విగ్రహంలో పనస, స్టార్ ఫ్రూట్, నేరేడు లాంటి విత్తనాలు ఏర్పాటుచేసి విగ్రహంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆ వినాయకుడిని కుండీలో నిమజ్జనం చేయగా అందులో నుండి మొక్కలు పెరిగి మంచి పండ్లను ఇస్తాయన్నారు. ఈ ఏడాది 300పైగా విగ్రహాలను పంపిణీచేయడం జరుగుతుందని గోకరామస్వామి తెలిపారు.

## మహిళ భద్రతకు వుమెన్ బ్లూ కోల్ట్ కార్యక్రమం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా బ్లూ కోల్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగానే మహిళా పోలీసు సిబ్బందికి వాహనాలను అందజేసినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. మంగళ వారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బ్లూ కోల్ట్ కార్యక్రమంలో మహిళా పోలీసులకు స్కూటీ వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా రూపొం దించిన (వుమెన్ బ్లూ కోల్ట్e కార్యక్ర మాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి, కాటారం పోలీస్ స్టేషన్ ల నుండి షీ టీమ్స్ నుంచి ఎంపికైన మహిళా సిబ్బందికి స్కూటీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం డిఎస్పి లు ఏ.సంపత్ రావు, సూర్యనారాయణ రావు, సిఐలు, ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన జిల్లా స్థాయి టిఎల్ఎం మేళా



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**ఉపాధ్యా యుల వృత్తి ఎంతో పవిత్రమైందని, వారంతా విద్యార్థులకు, సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి టీచింగ్‌లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎమ్ )ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలె క్టర్ పాఠశాలను సందర్శించి, జిల్లాలోని వివిధ పాటశాలల ఉపాధ్యాయులు త యారు చేసిన టీచింగ్‌లెర్నింగ్ మెటీరియ ల్‌ను పరిశీలించారు. ఈ టిఎల్ఎమ్ మేళా లో 18 మండలాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ లో దాదాపు 180 ఎగ్జిబి ట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎగ్జిబిట్లను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడాని కి సహాయపడేలా ఉపాధ్యాయులు రూ పొందించిన ఈ మెటీరియల్‌ను పాఠశా లలో బోధన నాణ్యతను, ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తు న్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8 టిఎ ల్ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడ ం జరిగింది. అనంతరం పాటశాలలోని చుట్టూ పరిసరాలను పరిశీలించి విద్యా ర్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిం చారు. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యా లను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు చదవాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి డా.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ ఎం ఓ ఆజాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాగంటి మంజులకు దార్ల బుక్ అఫ్ రికార్డు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రముఖ చిత్ర కారిణి, బిఎడ్ కళాశాల అధ్యాపకురాలు, గాయని, కవయిత్రి, రైటర్, సామాజిక వేత్త, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటికి ఈ ఆదివారం హనుమకొండ తనిష్క్ జ్యువలరీ కాన్ఫ రెన్స్ హాల్ లో జరిగిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ 25వ డ్రాయింగ్ కాంపిటీషన్ అనంతరం తాను చేస్తున్న సేవ లను గుర్తించి దార్ల బుక్ అఫ్ రికార్డ్ ని సొసైటీ భాద్యులు దార్ల నాగేశ్వర్ రావు అందించారు. 2023లో ఆమె చిత్ర కళా రంగానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీని స్థాపించి చిన్నారులకు శిక్షణ ఇస్తూ, ప్రతి నెలా ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకొని చిత్ర కళా పోటీలు నిర్వహిస్తూ, విజేతలకు బహుమతులు అందిస్తున్నారు. అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాలను అందిస్తూ వందల మందికి చిత్ర కళ పట్ల ఆసక్తిని పెంచుతూ, వారిని ప్రోత్సాహిస్తూనే, హనుమకొండ లోని ప్రముఖ విద్యా కళాశాలలో అధ్యాపకురాలిగా ఎందరో విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దుతూ, సాహిత్య, సంగీత రంగాలలో రాణిస్తూ, సామాజిక సేవలో ముందుంటూ, ఎన్నో అవార్డులు గెలుపొందిందారు. ఎన్నో సన్మాన సత్కారాలు అందు కుని ఇటీవలి కాలంలో సామాజిక సేవా రంగంలో డాక్ట రేట్ పట్టా పొందారు. 24 ఆగష్టు 2025 ఆదివారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డ్రీం ఇండియా పేరుతొ మంజుల సగర్వంగా నిర్వహిస్తున్న 25వ చిత్రకళా పోటీల్లో 79+79 మంది ఆర్టిస్టులు పాలొన్నారు. ఈ సంద ర్భంగా మంజుల వివిధ రంగాల్లో చేస్తున్న సేవకు గాను ఆమెకి దార్ల బుక్ అఫ్ రికార్డ్స్ ని అందించడానికి సంతోషి స్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అరిస్ట్ చిప్పకుర్తి శ్రీనివాస్, డాక్టర్ హరినాథ్ హరి ప్రియ దంపతులు, జయశ్రీ, వేణుగోపాల్, రఘుపతి, షో రూమ్ మేనేజర్ శశికిరణ్ పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఏఐఎస్ఈసీటి సంస్థ సిటీ మహిళా డిగ్రీ కాలేజ్, శివాని డిగ్రీ కాలేజ్‌లతో కలిసి నైపుణ్య శిక్షణ పై ఎంఓయూ కుదుర్చుకుంది.ఈ భాగస్వా మ్యంతో 250 మంది వెనుకబడిన విద్యార్థులకు బీఎఫ్ఎ స్ఐ రంగంలో పరిశ్రమ ప్రమాణాల శిక్షణ అందించబడు తుంది.ఫైనాన్షియల్ అకౌంటింగ్, బ్యాంకింగ్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణతో పాటు, శిక్షణ అనంతరం ప్రత్యేక ప్లేస్‌మెంట్ సహాయం కల్పించబడుతుంది.దీంతో విద్యార్థులకు ఫైనా న్షియల్ ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్ (వాయిస్, నాన్‌వా యిస్) రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. ఏఐఎస్ఈసీటి గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ, వెనుకబ డిన ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఉపాధి సృష్టి రంగాలలో పనిచేస్తూ ఇప్పటివరకు 6 లక్షల మందికి పైగా యువత జీవితాలను మార్చింది. సమర్థవం తమైన వ్యవస్థలతో, కార్పొరేట్ భాగస్వామ్యాల ద్వారా తుదిమైలు వరకు నైపుణ్యాలను చేరవేస్తూ, గ్రామీణ స్థాయిలో ఉన్న స్కిల్ గ్యాప్‌ను తగ్గిస్తోంది.ఈ సందర్భంగా జెన్పాక్ట్ సీనియర్ మేనేజర్ గౌరి మహేంద్ర, ఆమె బృందం, ఏఐఎస్ఈసీటి జోనల్ కోఆర్డినేటర్ విపుల్ శర్మ, శివాని డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ వి. సురేష్, అలాగే సిటీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె. అమర జ్యోతి పాల్గొ న్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు వద్దు.. మట్టి గణపతే ముద్దు

### సత్యం గ్రూప్స్ చైర్మన్ గంట రవికుమార్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ నగరంలో రంగశా యిపేటలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు షేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యం గ్రూప్స్ చైర్మన్ గంట రవికుమార్ హాజరై విద్యార్థులకు గణపతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణానికి ఎంతో శ్రేయస్కరమని,అలాగే సహజ సిద్ధంగా ప్రకృతిలో దొరికే ముడిసరుకుతో చేసే వినాయక ప్రతిమలనే పూజించాలని హైంధవ పురాణాలు కూడా చెబుతున్నాయన్నారు. మట్టికి మనిషికి విడదీయ రాని బంధముందని, ఒక్కమాటలో చెప్పాలంటే మానవ మనుగడ ప్రకృతితో ముడిపడి వుందన్నారు. ప్రకృతి ఆరాధ నతో మొదలైన పూజలు ఇప్పుడు విగ్రహ ఆరాధన వరకు వచ్చాయని, సాధారణంగా మిగతా దేవతా మూర్తుల విగ్ర హాలను శిల్ప కళాకారులు రాయితో మలుచుతా రని,అయితే వినాయక చవితి ఉత్సవాల అనంతరం స్వామి వారి విగ్రహాన్ని నిమజ్జనం చేయాల్సి వున్నందున కళాకా రులు సులువుగా విగ్రహాలను తయారు చేసేందుకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో గణపయ్య విగ్రహాలను తయారు చేస్తున్నా రన్నారు. ఇటీవల కాలంలో విగ్రహాల ఏర్పాటు సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని, జిల్లాలో వేల సంఖ్యల్లో పెద్ద విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేస్తున్నారని, ఈ విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు సంభవించే ప్రమాదముందని, విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాల-కుర్తి:** బాధిత కుటుం బాలకు తాను అండ గా ఉంటానని ఎవరు అధైర్యపడొద్దని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నా రు. మంగళవారం మండలంలోని బమ్మె ర, గూడూరు, మల్లం పల్లి, ఈరవెన్ను, విస్నూర్, లక్ష్మి నారాయణపురం, విష్ణుపురం, మైలారం, చీమలబాయి తండా గ్రామాలలో పలువురు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలను అందరినీ అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అద్యక్షుడు కుమారస్వామి, నాయకులు మహేందర్‌రెడ్డి, ఆది నారాయణ, శ్రీని వాస్, బిర్రు సోమేశ్వర్, దేవేందర్, యాకయ్య, మార్కెట్ డైరక్టర్ అశోక్‌రెడ్డి, భాస్కర్, హరీష్, రాఘవరావు, శ్రీనివాస్, యాకయ్య, యాకాంతరావు, మణెమ్మ, శ్రీశైలం, కొమురయ్య, వెంకన్న, కుమా రస్వామి, సోమిరెడ్డి, నాగభూషణం, సురేష్, మల్లేష్, రమేష్, రాంరెడ్డి, అశోక్, హరీష్, ప్రభాకర్, సుధాకర్, కిషన్ పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్ర గ్రాండ్ సక్సెస్

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ప్రజాపక్షం/హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, టీపీసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమక్షంలో నిర్వహించిన జనహిత పాదయాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. జనహిత పాదయాత్రలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, హహిళా కాంగ్రెస్, ఎన్ఎ సస్‌యూఐ, సోషల్ మీడియా, వివిధ అనుబంధ సంఘాల వారంతా కలిసి గ్రాండ్ సక్సెస్ చేసిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## దాసు రఘురాం మృతి పట్ల వెంకట్రాములు సంతాపం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తండ్రి దాసు రఘురాం హనుమకొండలో గుండెపోటుతో మృతి చెందినాడన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిం చిందని, ఇది అత్యంత బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతా పాన్ని తెలియజేశారు. దాసు రఘురాం సివిల్ ఎస్సైగా పనిచేసి రిటై ర్డ్అయ్యారని, అనేక ప్రజాహిత సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని వారి ఆకస్మిక మరణం వారి కుటుంబానికే కాకుండా సామాజిక వర్గాలకు తీరని లోటు అని అన్నారు. శోకసం ద్రంలో ఉన్న దాసు సురేష్ కు, వారి కుటుంబ సభ్యులందరికీ వెంక ట్రాములు సానుభూతిని తెలియజేశారు. నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి

**ప్రజాపక్షం/ జనగామ :**పర్యావరణ పరిరక్షణకు మట్టి వినా యకులనే పూజించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకే ష్‌కుమార్ సూచించారు. రసాయనాలతో తయారు చేసిన వినా యకుల వలన పర్యావరణ దెబ్బతింటుందన్నారు. మంగళవా రం జనగామలోని నెహ్రూ పార్కు వద్ద మున్సిపాల్టీ ఆధ్వర్య ంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరఫరా చేసిన మట్టి వినాయ క విగ్రహాలను కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణ హితం కోరేందుకు ఆకర్షనీయమైన రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలకు వినియోగించరాదని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు నష్టం వాటిల్లుందుఆన్నరు.

**దివ్యాంగ విద్యార్థుల ఉచిత ఉపకరణముల మంజూరు శిబిరం**

భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వశాఖ సౌజన్యంలో కృత్రిక అవ యవాల తయారీ కార్పొరేషన్ ఆలింకో సంస్త దివ్యాంగులైన ప్ర త్యేక అవసరాలు కలిగిన పిల్లలు, వివిధ రకాలైన మానసిక శా రీరక వైకల్యం కలిగినటువంటి 18 సంవత్సరాల లోపు విద్యా ర్థిని విద్యార్థులకు అవసరమైనందున ఈ అవకాశాల్ని సద్వని యోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉదయంనుండి సాయంత్రంవరకు జనగామ పట్టణం లోని హన్మకొండ రోడ్డులో గల ప్రెస్టన్ పాఠశాలలో వైద్య నిపు ణులు, అధికారుల సమక్షంలో అసెస్మెంట్ క్యాంప్ నిర్వయిం చనున్నందున ఆదార్ కార్డు,రేషన కార్డు జిరాక్స్, కు ల ధృవీ కరణ పత్రం, మూడు పాస్‌పోర్టు ఫోటోలతో హాజరు కావాల న్నారు. తల్లిదండ్రులు, సంరక్షకులలో హాజరు కావాలన్నారు.

**జిల్లాకు ఆరు భవిత పాఠశాలు**

జిల్లాకు ఆరు భవిత పాఠశాలలు మంజూరైనట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో మూడు భవిత కేంద్రాలు ఉండగా మరో ఆరు మంజూరు అయ్యాయ న్నారు. సమగ్ర శిక్ష క్రింద జనగామలో భవిత కేంద్రాల ఏర్పా టుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోగా 12 మండలాల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట తొమ్మి కేంద్రాలు అన్ని వసతులతో విద్యా ర్థులకు అందుబాటులతో తెచ్చేందుకు 68లక్షల 87వేల రూపా యలు మంజూరు కావడం జరిగిందన్నారు. అధికారుల పర్య వేక్షణలో ఈ పనులు జరుగుతాయని, తొలి విడతలో స్టేషన్‌ఘ నపూర్, జనగామ, పాలకుర్తిలలో మూడు పక్కా భవిత భవ నాలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పూర్తి చేసిన భవిత కేంద్రాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన బాల బాలికలకు ఉప యోగపడే సామాగ్రిని రెండు లక్షల చొప్పున కొనుగోలు చేయడం జరిగిందని, ఇట్టి సామాగ్రిలో పిల్లలు కృత్యాలు చేసే పరికకరాలు కూర్చోవడానికి పర్నీచర్, మధ్యాహ్న భోజనం స్వీకరించడానికి అనువుగా ఉండేటటువంటి మృదువైన మ్యాట్లు ఏర్పాటు చేస్తామన్నాను. కొత్తగా మంజూరైన భవిత కేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

## శ్రీగట్టు మల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి ఆలయ హుండీలెక్కింపును మంగళవారం వరంగల్ డివిజినల్ దేవాదాయ,ధర్మాదాయశాఖ పరిశీలకులు అనీల్ ఆద్వర్యంలో 10, 06, 2025, నుండి 26, 08, 2025 వరకు భక్తులు ఆలయాన్ని సందర్శించి మొక్కులరూపంలో వివిధ అర్జిత సేవల ద్వారా వచ్చిన ఆదాయం టికెట్ల ద్వారా 1,75,467,రూపాయలు హుండీ లెక్కింపుద్వారా 73,163,రూపాయలు రాగా ఈమొత్తం 75 రోజులకుగాను రూ,2,48,630 వచ్చాయని ఆలయ కార్యనిర్వాహకుడు అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు.ఈగట్ట మల్లికార్జునస్వామి దేవాలయానికి రోజురోజుగా భక్తులు అధిసంఖ్యలో హాజరై మొక్కులు సమర్పించుకోవడం జరుగుతోంది.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన జలగం బచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ నాయకులు, జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పంపించిన 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూస మదు, ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, గ్రామాధ్యక్షుడు ఉల్లెంగుల సుధాకర్, గజేందర్‌రెడ్డి, గడ్డం నర్సయ్య, గడ్డం సమ్మయ్య, ఎండీ రంజాన్, మరిపట్ల నర్సయ్య, గడ్డం సునీల్, బొంద్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ ఎంపీడీవో వడ్లూరి ప్రవీణ్ కుమార్ జన్మదిన పురస్కరించుకుని మంగళవారం పలు పార్టీల రాజకీయ నేతలు, పత్రికా విలేకరులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రవీణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భోజన విరామ సమయంలో కార్యాలయ లో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తో సిబ్బంది కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించారు.

## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/కొండపాక:**మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని ఉద్దేశంతో కుకునూరుపల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మట్టి గణపతి తయారీపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.పిఓపితో తయారుచేసిన వినాయకుల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని మట్టితో చేసిన వినాయకులనే తయారుచేసి పూజించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లెగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. బిజెపి మండలాధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రాయపర్తిలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని, మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే ఇల్లులేని నిరుపేదలకు కేటాయించాలన్నారు. రైతులకు ఇబ్బందిగా మారిన సింగిల్ ఫేజ్ కరంటు సరఫరాను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, తాగునీటి సమస్య తొలగించాలన్నారు. ప్రతీ గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్లకొండ రవి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రావణ్, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్, మందపురి రాజు, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్, మందపురి రాజు, యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు, మునావత్ భద్రునాయక్, యువమోర్చా మండలాధ్యక్షుడు మంచాల సుమన్, ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు అశోక్, నాయకులు మేర్గు శ్రీను, బండారి దినేష్, సోడియా సురేస్, మునావత్ సంతోష్, నేతావత్ నరేశ్, యువమోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజానికి కృషి

### జిల్లా వైద్యధికారి డా. రవి రాథోడ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘ వారి సహకారం తో ప్రధానమంత్రి టీబి ముక్త్ భరత్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ పాల్గొని విశ్రాంత ఉద్యోగులతో కలిసి క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందించి క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. క్రమం తప్పని మందులతో పాటుగా పోషకాహారం తీసుకుంటే టీబి వ్యాధిని జయించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్,టి జి జి ఆ ర్ ఏ అధ్యక్షులు మైస నాగయ్య కార్యదర్శి విసో మయ్య సభ్యులు వెంకటయ్య, జనార్ధన్, ఐ వి రమణ య్య, నారాయణ, టి అరుణ కుమారి, ఆర్ వెంకట్ రెడ్డి, రత్నమాచారి, ప్రవీణ్ కుమార్, యాదగిరి మరియు జనార్ధన్ క్షయ వ్యాధి సిబ్బంది మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు యూరియా కోసం ఆందోళన చెందొద్దు

### జిల్లా వ్యవసాయాధికారి సురేష్



**ప్రజాపక్షం/ములుగు:**రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఈ సమయానికి ములుగు జిల్లాలో 10వేల 20 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 10వేల 720 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ల సూచనల మేరకు ములుగు జిల్లాకు 27వ తేదీన 500 మెట్రిక్ టన్నులు, 31వ తేదీ నాడు మరొక 500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయబడుతుందని, అదేవిధంగా సెప్టెంబర్ మాసానికి కావాల్సినటువంటి 4వేల మెట్రిక్ టన్నుల యూరియా ములుగు జిల్లాలో రైతు సోదరులకు సరఫరా చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున రైతు సోదరులు ఎవరు కూడా యూరియా కొరకు ఆందోళన చెందవద్దని వ్యవసాయశాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/ఖానాపూర్:**బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని, దేశంలో ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పెద్దయెత్తున బిజెపిలో చేరుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని కొడ్తిమాటు తండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు భూక్య రాజేందర్, భూక్య చరణ్, భూక్య వంశీ, భూక్య రాహుల్, గుగులోత్ ప్రశాంత్, భూక్య నవీన్, గుగులోత్ తరుణ్‌లు బూత్ అధ్యక్షులు గుగులోత్ సతీష్, గుగులోత్ వెంకన్నల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బిజెపితోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజా ప్రతినిధులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడియాల యాకస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, బానోత్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని మాజీ వైస్ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన నూనెల కొమురయ్య పశు వైద్య శాఖలో పనిచేస్తూ పదవి విరమణ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో చివరి మైలురాయని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో కొమురయ్య దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు క కృష్ణ, మాజీ ఎంపిటిసి బోడ పూలునాయక్, దాసరి రమేష్, పార్టీ నాయకులు యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ మండలంలోని బండమీది మామిడితండ కు చెందిన బానోత్ శ్రీను అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్‌లు మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండలాధ్యక్షుడు కోరె సుధాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లెపు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు అంగోత్ మోతిలాల్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, బోడ వీరన్న, దేవిలాల్, బోడ దీప్లా, ఆబోతు రాజు, తండా పెద్ద అంగోత్ సామ్య, ఆబోతు ఐలయ్య, బోడ నవీన్, బోడ రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సమస్యలపై ఎంఆర్ఒకు వినతిపత్రం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** బిజెపి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలో పలు సమస్యలను పరిష్కరించాలని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు శోభనబోయిన శివరాజ్‌తో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారని, మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దొంగల భీభత్సంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని కావునసిసి కెమెరాలను ఏర్పాటుచేయాలని, అర్హులైన నిరుపేదలకు ఇళ్లు అందజేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రాం నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాంబ్రహ్మాచారి,నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవితవ్యానికి మార్గదర్శకంగా బోధన ఉండాలి

**ప్రజాపక్షం/వేలేరు:** విధ్యార్థుల భవితవ్యానికి మార్గదర్శకంగా బోధన ఉండాలని వేలేరు మండలస్థాయి ఉపాధ్యాయుల టీచింగ్,లర్నింగ్,మెటీరియల్ మేళా(టి ఎల్ ఎమ్)నిర్వహణ సంధర్భంగా వేలేరు మండలవిద్యాశాఖ అధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి అనార్నరు.మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని మానవవనరుల విద్యాకేంద్రంలో ఈమేళాను నిర్వహించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల టీచింగ్,లర్నింగ్,మెటీరియల్ మేళా(టి ఎల్ ఎమ్) ఉపాధ్యాయులు తమబోధనలను విద్యార్థులు తమరోజువారిగా ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తోడ్పాటునందించే కృత్యాదారులతో వారిభవితవ్యానికి మార్గదర్శంగాబోధనఉండాలని అన్నారు.ఈమేళాలో మండలంలోని వివిధ ప్రభుత్వపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని వివిద సబ్జెక్టులలో తయారు చేసిన కృత్యాలను ప్రదర్శించగా అందులోనుండి ప్రతిభావంతంగాఉన్న 10 కృత్యాలను జిల్లాస్థాయి మేళాకు ఎంపికచేశారు.కార్యక్రమంలో ఎంఇఒ చంద్రమౌళి,ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,శ్రీదేవి వివిధపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి రూపంలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేట లోని శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు వినాయక చవితి పు రస్కరించుకొని మంగళవారం పాఠశాల ఆవరణలో బాలలంతా కలిసి బాల గణేష్ రూపంలో కూర్చు ని, అందరినీ ఆకట్టుకున్నారు. గణేష్ ఆకారంలో కూర్చుని గణనాయక గణ దక్షాయ పాటపై డాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిటలాక్షప్ప, సుమన్, పిఈటి ఉపేంద్ర, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా కార్యదర్శిగా లింగంపెల్లి



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో కమలాపురం గ్రామానికి చెందిన భారతీయ జనత పార్టీ సినియర్ కార్మిక నాయకులు లింగంపెల్లి శ్రీనివాసరావు ని బిజెపిపార్టీ జిల్లా కార్యదర్శి గా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం నియామక పత్రం అందజేశారు. జిల్లా పార్టీ కార్యదర్శి గా నియమితులు అయిన సందర్భంగా లింగంపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, భారతీయ జనత పార్టీ జిల్లా కమిటీ లో స్థానం కల్పించిన రాష్ట్ర నాయకులకు జిల్లా అధ్యక్షులకు మండల నాయకులకు ధన్యవాదములు తెలియ జేస్తూ నా పదవికి వన్నె తెచ్చే విదంగా అందరితో కలసి మెలసి నడుచుకుంటూ జిల్లా లో మండలంలో బిజెపిపార్టీ బలోపేత దిశగా ముందుకు నడిచేలా బి జెపిపార్టీ సిద్ధాంతాల పార్టీ కోసం పని చేస్తానని తెలియజేసారు.

# అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరకాస్తులు

## ఎంఇఒ ఎం చంద్రమౌళి

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లిలోని కస్తూర్భాగాంధి బాలికల పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు దరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా వేలేరు మండల విద్యాశాఖఅధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి ఒకప్రకటనలోతెలిపారు.ఈసంధర్భంగా ఎంఇఒ చంద్రమౌళి మాట్లాడుతూ గొల్లకిష్టంపల్లిలోని కస్తూర్భాగాంధి బాలికల విద్యాలయంలో అసిస్టెంటు కుక్ పోస్టుకు 10వతరగతి చదివి 18నుండి45 సంవత్సరాల వయసుకలిగిన వేలేరు మండలమహిళలు ఈనెల 30, 08, 2025 సాయంత్రం 4,00.గంటలలోపు వేలేరు మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం(ఎంఇఒ)కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని పూర్తి వివరాలకు 9703963927 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

# బాధితురాలి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని సోమారపుకుంట తండాకు చెందిన బానోతు భీమా సతీమణి బానోతు మోతీ మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. బానోతు మోతి మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం క్రిష్ణ కిశోర్‌రెడ్డి, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌లు గ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# పర్యావరణాన్ని రక్షించాలంటే మట్టి గణపతులను పూజించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** పర్యావరణాన్ని రక్షించాలంటే మట్టి గణపతులను పూజించాలని లహరి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ తంగెళ్ల రవిచంద్ర, బ్లూమింగ్ బడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల సంతోష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్, బ్లూమిగ్ బడ్స్ పాఠశాలలోని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేటట్లుగా మట్టి వినాయకులను తయారుచేసి పూజించాలన్నారు. సహజ సిద్ధమైన రంగులతో విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల విషపూరితమైన రసాయనిక పదార్థాలు కలిసి చెరువులోకి సకల జీవరాసులు, పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. మట్టి గణపతులు తయారుచేసిన విద్యార్థులు నవ్యశ్రీ, సాత్విక్, వర్షిత, రిత్విక్, సాద్విన్, రిషిత, సుశాంత్, త్రిపురేశ్వరి, సిద్ధార్థ్, నిత్యశ్రీ, రిషి, తేజశ్రీ, దేవాంష్, దీక్షిత, తనుశ్రీ, రిషిక, వేదశ్రీ, సహస్ర, స్నితిక, మేఘన, సోనియా, రియానిక, నిత్యశ్రీ, రస్మిత, రిత్విక్‌లను అభినందించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తంగెళ్ల ఉమారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను మరింత పరిష్ఠ పర్చాలి

## ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ జనగామ :**విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పర్చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆదేశించారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, స్టూడెంట్ డైరీ నిర్వయించాలని, కాంప్లెక్స్ సమావేశాలు నిర్వయించాలన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో విద్యా వ్యవస్థపై ఎంఈఓలు, ప్రాధానోపాధ్యాయులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లలో సమీక్ష జరిగింది. అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యంలో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా వ్యక్తిత్వం రూపొందించుకుంటు, వినయ విధేయతతో సేవా గుణం అలవర్చుకుంటు విద్యతో పాటు క్రీడలలో పాల్గొనెలా చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని విజేతగా నిలపాలని, దిక్సూచి క్రింద 8 అంశాలని ప్రణాళిక బద్ధంగా చేపట్టి విద్యార్థి వికాసానికి దోహదపడాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరులుగా భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్రాను. ప్రతి విద్యార్థికి ఏది మంచో ఏది చెడో తెలియాలని, ఎదుటివారితో అవగాహనలో మాట్లాడేలా కృషి చేయాలన్నారు. సమాజంలో మహిలలు, వృద్దులు, పేద ప్రజలతో ఎలా మెలగాలో నేర్పించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో బాగస్వాములను చేయాలని, బాధ్యతలు అప్పగిస్తూ ఏపనైనా అవలీలగా చేసేలా ఉత్తమ విద్యార్థులుగా మలచాలన్నారు. ప్రతి విద్యార్థి చైతన్య దీప్తి కావాలని, ఆత్మవిశ్వాసంతో ముందకు సాగే విధంగా అత్మదైర్యంగా నింపాలన్నారు. క్రీడలపై ఆసక్తి కల్పించాలని, మహనీయుల గాధలు వివరిస్తూ నిరంత కార్యక్రలాపాలకు కార్యాచరణ రూపొందించాలన్నారు. అదర్‌షిప్ ఇవ్వాలని, నాయకత్వం చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. డాక్టర్, లాయర్, కలెక్టర్, పోలీస్, శాస్త్రవెత్తలు, ఇంజనీర్‌లుగా అవ్వాలంటే ఏమి చదవాలో ఎలా ఉండాలో ఆయా వృత్తులలో రాణించిన వారి గాధలను తెలియజేస్తూ విద్యార్థులు ఆయా రూపంలో ఫోటోలు తీయించి ఎదురుగా ఏర్పాట్లు చేస్తే నిరంతరం గుర్తుకు వచ్చి పట్టుదలతో చదివే అవకాశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ వంటివి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకునే విధఃగా చైతన్య పర్చాలన్నారు. అంతకు ముందు జిల్లాను ఎన్ఎఎస్‌లో దేవంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు ప్రసంశ పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారులు చంద్రబాను, రవికుమార్, రామరాజు, నాగరాజుపాల్గొన్నారు.

# లక్ష్యం ఎంచుకుని ముందడుగు వేయాలి..

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :**ప్రతీ విద్యార్థి తమ జీవిత గమ్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి. వీరన్న, క్లబ్ డిస్ట్రిక్ట్ గెస్ట్ డాక్టర్ ఎర్రంరెడ్డి రంగారెడ్డి సూచించారు. మంగళవారం మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలికలకు క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వీరన్న, డాక్టర్ రంగారెడ్డి మాట్లాడారు. మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన విద్యార్థినులు చదువుకునే సమయంలో కేవలం తమ చదువుపైన దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పారు. ప్రభుత్వంతో పాటు లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, సీనియర్ బాధ్యులు బవిరిశెట్టి నాగేశ్వర రావు, పమ్మి సనాతన చారి, సాదుల సురేష్ బాబు, పారుపల్లి రమేశ్ బాబు, ఉపాధ్యాయులు యుద్దనపూడి గాయత్రి, ఎం.వి. లావణ్య, జీ.వీ. రమణమ్మ, బి. పల్లవి, ఎం. సునీత, డోలి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆబాద్ లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం: వాసుదేవరెడ్డి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మండలంలోని పసరమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కావాల్సిన లాంగ్ నోట్ బుక్స్‌ను లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో వితరణ చేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన నోట్ బుక్స్ పంపిణి కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం కృష్ణ అధ్యక్షత వహించగా కాంప్లెక్స్ హెచ్ఎం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఆబాద్ లయన్స్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు, జోన్ చైర్మన్ లక్ష్మి నర్సయ్య, బాధ్యులు రాజశేఖర్‌రెడ్డి, సురేష్, ప్రవీణ్, ఉపాధ్యాయులు సోమనర్సయ్య, శ్రీనివాస్, మాధవి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల ఉచిత ఉపకరణముల మంజూరుకు మదింపు శిబిరం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ కార్పోరేషన్ ఆలింకో సంస్థ దివ్యాంగులైన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, వివిధ రకాలైన మానసిక, శారీరక వైకల్యం కలిగినటువంటి 18 సంవత్సరాలలోపు విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను సమకూరుస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న పట్టణంలోని ప్రెస్టన్ హైస్కూల్‌లో వైద్య నిపుణులు, అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందున కావాల్సిన ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 94915 33047 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పూజించాలి

## అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పర్యావరణ పరిరక్షణ కోసం రంగు, రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు కాకుండా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. జనగామలోని నెహ్రూ పార్క్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ మట్టి ప్రతిమలను పూచించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములం అవుదామన్నారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మరిపెడ మండల వాసి రవీందర్‌కు డాక్టరేట్ పట్టా

**ప్రజాపక్షం/ మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన ఏనుగు తల రవీందర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషులో 84 వ స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ చేతులు మీదుగా డాక్టరేట్ పొందిన డా.ఏనుగుతల రవీందర్(ఎస్.ఏ ఇంగ్లీష్ ) ఇతను ప్రస్తుతం జడ్పీహెచ్ఎస్ దౌల్తబాద్,మం.దౌల్తబాద్ జిల్లా సిద్దిపేట నందు పనిచేస్తున్నారు.

# రాజకీయ ఉనికి కోసమే పెద్ది ఆరాటం



**ప్రజాపక్షం/నెక్కొండ:**రాజకీయా ఉనికి కోసమే నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరాట పడుతున్నారని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు అన్నారు. వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సింధుర్ ఆపరేషన్ వల్ల మన దేశానికి దిగుమతి కావలసిన యూరియా రాలేకపోయినందున యావ త్ భారతదేశం మొత్తం యూరియా కొరత ఏర్పడింది అన్న విషయం అందరికీ తెలిసిందే కానీ కావాలని రాజకీయా ఉనికి కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ధర్నాలు చేయించడం సిగ్గుచేటు అని వారన్నారు. మీ పాలనలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, యూరియా కోసం మీ ప్రభుత్వ హయాంలో క్యూ లైన్ లో నిలబడిన ఓ రైతు చనిపోతే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సినిమా టాకీస్ క్యూ లైన్ లో చనిపోయారని అవహేళన చేసి రైతులను కించపరిచి మాట్లాడటం తెలంగాణ ప్రజలు రైతులు ఎవరు మర్చిపోలేదని, వారన్నారు. చంద్రుగొండ, బంజర పెల్లి, గ్రామాల మధ్య పక్క బీ టి రోడ్డు పని కూడా పూర్తయిందని, అలాగే పత్తిపాక, సాయి రెడ్డి పల్లి, గ్రామాల మధ్య బిటి రోడ్డు ప్రారంభమైందని, ఒక పక్క అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధి లేదు అనడం ఎంతవరకు సమంజసం కళ్ళు ఉన్న ధృతరాష్ట్రులు మీరు అని వారు ప్రశ్నించారు. అంతెందుకు నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న నెక్కొండ, నర్సంపేట, రెండు వ్యవసాయ మార్కెట్లకు చైర్మన్ లను నియమించకుండా దురుద్దేశపూర్వకంగా కొన్ని కమ్యూనిటీలను కించపరిచే విధంగా కాలయాపన చేస్తూ ఐదు సంవత్సరాలు చైర్మన్లు లేకుండా మార్కెట్లను నడిపిన ఘనత మీది కాదా అని వారు ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని చెప్పినా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ సీట్లతో వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంత రావు, పోలిశెట్టి భాను ప్రకాష్, మండల పార్టీ కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బమ్మెర పోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, వినయ్, శ్రీకాంత్, చాగంటి రాము, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజిద్దాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పర్యావరణ పరిరక్షణ కోసం పూజించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో చేసిన గణపతి విగ్రహాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ రసాయనలతోని తయారుచేసిన గణేష్ విగ్రహాల ద్వారా వాతావరణం కాలుష్యం అవడంతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని. రాబోవు తరాల వారికి స్వచ్ఛమైన వాతావరణ అందించేందుకుగాను మనవ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు చేద్దామని తెలపడంతో పాటు పోలీస్ కమిషనర్ సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు తో పాటు ఏసీపీలు జితేందర్ రెడ్డి, ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పరిపాలన విభాగం సిబ్బంది ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## దేవస్థానం పరిధిలో పలు దుకాణాల నిర్వహణకు వేలం పాట

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానం పరిధిలోపలు దుకాణాల నిర్వహణ లైసెన్స్ కోసం దేవస్థానం కార్యాలయంలో మంగళవారం ఆలయ ఇఒమహేష్ అధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ ఏడాది అక్టోబర్ 1 నుండి 30 సెప్టెంబర్ 2027 వరకు రెండేళ్ళ కాల పరిమితి గాను నిర్వహించిన పలు దుకాణాల నిర్వహణ వేలం పాటలో ఆలయానికి రూ.14.30 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓ మహేష్ తెలిపారు.దేవాదాయ పర్యవేక్షకులు కవిత,ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

**ఉచిత మట్టి వినాయకుల పంపిణీ**

దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్ ఆదేశాల మేరకు ఆలయ ఈఓ మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పాల్గొని గణపతి విగ్రహాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, అర్చకులు ఫణీంద్ర శర్మ, శ్యామ్, సిబ్బంది, స్థానికులు,భక్తులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకి వృద్ధుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/కాళేశ్వరం;**కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన పై నుండి గోదావరి నదిలో దూకి ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద చోటు చేసుకుంది. కాళేశ్వరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మండిగ బాపు (75) అనే వృద్ధుడు కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది మంగళవారం ఉదయం సుమారు పది గంటల సమయంలో అంతర్ రాష్ట్ర వంతెన వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. అంతకు ముందు వృద్ధుడు వంతెన వద్ద ఓ దైవ ఫోటోకు పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఆనవాళ్లు ఉండగా వృద్ధుడు గోదావరిలో దూకాడా..! మిస్సింగ్ అయ్యాడా..! అనే కోణంలో మిస్సింగ్ కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లుకాళేశ్వరంఎస్ఐ తమాషా రెడ్డి పేర్కొన్నారు.

## స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే స్పందించాలి

### బిజెపిఆధ్వర్యంలో రాస్తారోకో

**ప్రజాపక్షం/తొర్రూరు :** స్థానిక సమస్యల పరిష్కారం చడంలో ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బిజెపి తొర్రూరు అర్బన్, రూరల్ మండలాల కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సమస్యల సాధన కోసం పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగాబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో నిరుపేదలను విస్మరించి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం సరికాదన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. తొర్రూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని, మురుగు కాల్వల నిర్మాణం, పారిశుధ్యం, పరిశుభ్రతపై అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రతీ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మండలంలోని రైతులు సింగిల్ ఫేస్ విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మౌలిక సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే స్పందించని పక్షంలో బిజెపిఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామన్నారు. అనంతరం బిజెపి నాయకులు తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు సమస్యలపై వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోబిజెపితొర్రూరు అర్బన్, రూరల్ మండలాల అధ్యక్షులు పెండ్ల రాజేశ్, గట్టు రాంబాబు, బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, బిజెపిఅర్బన్, రూరల్ మండలాల నాయకులు సందీప్, యాకన్న, రవిబాబు, సురేశ్, విజయ్‌కుమార్, చలపతిరాజు, అశోక్, రవితేజ, గణేశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, భరత్, బషీర్, రాంమూర్తి, సందీప్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

## కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**వరంగల్ నగరంలోని 34వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోట కివి పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. దేశంలో అతిపెద్ద పండగ అయినటువంటి వినాయక చవితిని పురస్కరించుకొని కివి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మట్టి ప్రతిమలను తయారుచేసి వారు ఇంటి వద్దనే స్వయంగా తయారు చేసుకొచ్చునటువంటి విగ్రహాలతో వరంగల్ ఎస్ఆర్ఆర్ తోట కరీమాబాద్ లో పుర వీధుల గుండా విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ఈ ర్యాలీని ప్రారంభించారు. గణపతి విగ్రహాలని మట్టితోనే తయారుచేసి వాటిని వినియోగించాలని దాని వలన ప్రకృతికి హాని జరగదని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు మట్టి విగ్రహాల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ తెలియజేస్తూ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ గణపతి వేషధారణలో ఉన్నటువంటి విద్యార్థిని అయ్యావార్లతో ఒక రిక్షా బండి పై ఊరేగిస్తూ పురవీధుల గుండా గణపతి ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి పాఠశాల డైరెక్టర్ దాసిరజని ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## యోగాలో మేటి న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ పాఠశాల

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**కరీమాబాద్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీలలో పాల్గొని రజత పతకాలను గెలుచుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. హనుమకొండ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి యోగాసన పోటీలు 2025 26 సంవత్సరమునకు గాను హనుమకొండలో జరిగినవని తెలిపారు. ఇందులో అనేక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా మన పాఠశాల నుండి అండర్ 18 బాలికల విభాగంలో పదవ తరగతి విద్యార్థిని టీ వైష్ణవి జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి మరియు అండర్ 18 బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థి జీ పవన్ కుమార్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ, యోగా మెడిటేషన్ లాంటి అంశాలు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ రవితేజ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారని వారు తెలిపారు.

## పిహెచ్‌సి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :**ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఆకస్మికంగా తనిఖీ చేసి జనరల్ ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్, మాట్లాడుతూ వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు, ఉద్యోగులు నిర్దేశిత క్వార్టర్లలో ఉండి ప్రజల అనారోగ్య సమస్యలు వర్షకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సేవలు అందించాలన్నారు, జనరల్ ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, వైద్యాధికారి, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల ఆరా తీశారు, జనరల్ ఓపి రిజిస్టర్ ను పరిశీలించి, ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు ఎంతమంది వస్తున్నారని, జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్టిటి పరీక్షలు చేయాలని, వర్షా కాలానికి సరిపడే మలేరియా డెంగ్యూ ఆర్టిటి కిట్లు మరియు మందులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని, లేని ఎడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి మందులను సమకూర్చుకోవాలని కన్నాయిగూడెం, పిహెచ్ సి వైద్యాధికారి డా।। అభినవ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, ఎంపిడివో సాజిద బేగం, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ధర్నా

**ప్రజాపక్షం /మరిపెడ:** రైతులకు యూరియా అందించాలని కోరుతూ బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ధరం సోత్ రెడ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు రైతు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారని ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. వ్యవసాయం పట్ల కనీసం అవగాహన లేని ముఖ్యమంత్రి ఇంత జరుగుతున్న పట్టించుకునే పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేను అత్యధికంగా మెజారిటీ తో ప్రజలు గెలిపిస్తే ఎమ్మెల్యే ఎక్కడున్నాడు అని ఎద్దేవా చేశారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉండే హైదరాబాదులో పబ్బం గడుపుతున్నాడని రైతులు కష్టాల్లో ఉంటే పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో అన్ని సొసైటీలకు సరిపడా ఏరియాను సరఫరా చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ యువనేత రవిచంద్ర బి ఆర్ ఎస్ నాయకులు రాంబాబు, రవీందర్,మాజీ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ని మాణిక్యం మాజీ ఎంపీపీ వెంకన్న, తాళ్ల పెల్లి శ్రీను, కాలు నాయక్, మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీర రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కమలాపూర్:**ఉమ్మడి వరంగల్ జిల్లా యోగాసనాల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 నుంచి 14 సంవత్సరాలు, 14 నుంచి 18 సంవత్సరాలు రెండు కేటగిరీలలో జరిగిన యోగాసనా పోటీలలో టీజి మోడల్ స్కూల్ కమలాపూర్ చెందిన ఎన్. సమన్విత్ టెన్త్ క్లాస్ ట్రెడిషనల్ యోగాసన, ఫార్వర్డ్ బెల్డింగ్ యోగాసన రెండిటిలోని ప్రథమ స్థానంగా నిలిచాడు. అలాగే మరో కేటగిరిలో 10 నుంచి 14 ఇయర్స్ ట్విస్టింగ్ యోగాసనాల్లో వి. నాగతేజ సెవెంత్ క్లాస్ మూడవ బహుమతి సాధించాడు. యోగాలో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన ఇద్దరు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత, ఉపాధ్యాయులు బృందం అభినందించారు. అలాగే విద్యార్థులకు యోగాలో శిక్షణ అందించిన విద్యార్థులు పతకాలు సాధించేలా శిక్షణ ఇచ్చిన పిఈటి రాజు ను ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యార్థులు యోగ యొక్క ప్రాధాన్యతను గుర్తెరిగి వారు శారీరక మానసిక ధృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. యోగాలో యువతకు విద్యా, ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం పరుచుకోవాలని తెలిపారు.

## వైఎంసిఎ ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా 115వ జయంతి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**వైఎంసిఏ ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ టౌన్ సిఐ మహేందర్‌రెడ్డి హాజరై మధర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధర్ థెరిస్సా యుగొస్లోవియా దేశంలో జన్మించి భారత దేశంలో కలకత్తా ప్రాంతంలో మురికి వాడలో నివసించే పేద పిల్లలకు, కుష్టు, మలేరియా వ్యాధిగ్రస్తుల మధ్య విశేష సేవలు అందించారని కొనియాడారు. మిషనరీ ఆఫ్ చారిటి స్థాపించి దాని ద్వారా సేవా కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరింప చేశారని ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని ప్రతి మనిషి పాటించి మదర్ థెరీస్సా అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ గౌరవాధ్యక్షులు అనిల్ వాటర్, ఎండిపిఎల్ఎఫ్ ఫౌండర్ చైర్మన్ బిషప్, మల్లెపాక తిమోది, ఆర్సిఎం ఫాదర్స్ సైమన్‌రెడ్డి, పాల్ రాజ్ , వైఎంసిఏ అధ్యక్షులు జన్ను మధేందర్, వైస్ ప్రెసిడెంట్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి బిఆర్ఎస్ నూతన గ్రామ అధ్యక్షుడిగా బీసా పురుషోత్తం

### యూత్ గ్రామ అధ్యక్షునిగా మంగళపర్తి సందీప్ కుమార్

### కోశాధికారిగా పోల నవీన్ కుమార్



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సారా రామాగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలుముల దుర్గారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా బీసా పురుషోత్తం , ఉపాధ్యక్షులుగా సంగప్ప, వడ్ల శేఖర్, అజ్మీర రమేష్, ప్రధాన కార్యదర్శి మసనగారి హరీష్ కుమార్, కోశాధికారిగా పోల నవీన్ కుమార్, సహాయ కార్యదర్శిగా దశరథ్ గౌడ్, యూసుఫ్, ప్రచార కార్యదర్శులుగా డబ్బి ఏసు, జట్టి మహేష్, గోవిందుపల్లి నర్సింలు, శ్రీకాంత్ ,నాగరాజు బిస నర్సింలు, యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా చిలుముల రాజిరెడ్డి, యూత్ గ్రామ అధ్యక్షులుగా మంగళపర్తి సందీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ గౌడ్, మహిళా విభాగం గ్రామ అధ్యక్షురాలిగా గొల్ల కొమరమ్మ, ఉపాధ్యక్షురాలుగా సాకలి యాదమ్మ, కార్యదర్శిగా గొర్రె శ్యామలలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సునీత లక్ష్మారెడ్డి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీత రెడ్డిని శాలువాలతో నూతన కమిటీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చి స్థానిక సంస్థల్లో చత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు బాన్సా మైపాల్ రెడ్డి, ఆల్మయిపేట, ఎల్లం, సారా కిషోర్ గౌడ్, ప్రవీణ్ యువ నేత, పోల నవీన్ కుమార్, సందీప్ కుమార్, సునీత రెడ్డి యువసేన నాయకులు మహబూబ్ గౌ రెడ్డి, మోహన్ నాయక్, కాంత రావు, వర్రే సుధాకర్, నాయికోటి శ్యాంసుందర్, సంతోష్ గౌడ్, ప్రతాప్ గౌడ్, యేసు గౌడ్, రాజు, రవి సాగర్, మీనాజ్, నవీన్, రవి, మాధవ రెడ్డి, శివరాజ్, రాయగిరి పాల్గొన్నారు.



# యూరియా అందించాలని రోడ్డెక్కిన రైతులు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట పీఏసీఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం ఎంత పడిగాపులు కాసినా యూరియా అందించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం విసుగు చెందిన రైతులు యూరియా అందించాలని పీఏసీఎస్ కార్యాలయం వద్ద నర్సాపూర్‌తూప్రాన్ ప్రధానరహదారిపై ధర్నా, రాస్తారోకోకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు. యూరియా వెంటనే అందించాలని రైతులు డిమాండ్ చేస్తూ ధర్నాను తీవ్రతరం చేశారు. పోలీసులు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కేంద్రీకృత అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో హెచ్‌డిఎఫ్‌సి, మరియు వృత్తి ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్రీకృత అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించటం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, హెచ్డిఎఫ్సి, రీజినల్ లీడ్ అమిత్ నాందేవ్, హాజరై ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఐపిఎం పద్ధతిలో పంటలు పండించడం, బయో రోసోర్స్ సెంటర్ ఏర్పాటు చెసి రైతులకు బయోలాజికల్ ఫార్తిలైజెర్స్, ఫస్టిసైడ్స్ అందించడంతో పాటు భూమి, పంట, రైతుల ఆరోగ్యం పెంపోందించడానికి ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్డిఎఫ్సి బ్యాంకు జోనల్ హెడ్ కరుణాకర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ రాజేష్ అరెలి, హెచ్డిఎఫ్సి సిఎస్ఆర్ మేనేజర్ ఆసియా, ఇతర అధికారులు వృత్తి నుండి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరిధర్ గౌడ్, సీనియర్ మేనేజర్ తహసీన, వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు మేనేజర్ మధుకర్, సిబ్బంది మండల వ్యవసాయాధికారి, స్పెషల్ ఆఫీసర్ వెంకట నారాయణ, ఎంపీడీవో సాజిదా బేగం, పలు శాఖల మండల అధికారులు, 14, గ్రామాల రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తానని శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని రత్నాపూర్, గోమారం ప్రభుత్వ పాఠశాలలకు తన సొంతంగా వాలీబాల్ కిట్లను జిల్లా సీనియర్ వాలీబాల్ ప్లేయర్ సంద్ర వినోద్‌కుమార్ చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులతో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతీనిత్యం క్రీడాకారులుగా సాధన చేయడం కోసం వాలీబాల్ కిట్లు అవసరం ఉందన్న విషయం తెలిసిన వెంటనే స్పందించి రత్నాపూర్, గోమారం, పాఠశాలల విధ్యార్థులకు వాలీబాల్ కిట్లను అందించిన మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తాకు క్రీడాకారుల తరుపున పాఠశాల విధ్యార్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంద్ర వినోద్, శ్రీకాంత్‌నాయక్, రత్నాపూర్, గోమారం పాఠశాలల ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# చల్మెడలో జానపద పాట చిత్రీకరణ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో జానపద పాట చిత్రీకరించారు. రచయిత, డైరెక్టర్ నాగం పరశురాం మాట్లాడుతూ.. నేటి కాలంలో భార్యాభర్తలు వారి మధ్య ప్రేమానురాగాలను ఈ పాట రూపంలో చిత్రీకరించడం జరిగిందన్నారు. టెక్నాలజీ పెరిగిన కొలది ప్రేమలు తగ్గిపోతున్నాయని భర్త అవిటివాడు అయితే భార్యాపడే ఆవేదన ఈ పాటలో చిత్రీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రొడ్యూసర్ సౌజన్య, కెమెరామెన్ శివ వెలుపుల, హీరోయిన్ లాస్య, హీరో సురేష్ బాబు ఉన్నారు.



## ఎస్సై వెంకటేష్‌ను కలిసిన గౌడ సంఘం నాయకులు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** మండలంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాలకుర్తి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం కన్నాయిగూడెం ఎస్సై ఇనిగాల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తాడూరి శ్రీధర్, మండల కమిటీ ఉపాధ్యక్షులు తాటి లచ్చలు, కార్యదర్శి తాటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, తాటి కనకసేన, తాటి నాగేష్, గౌడ సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న ఒకరి అరెస్ట్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తి తో పాటు సంబంధం ఉన్న మరో ఇద్దరిని రిమాండ్ కు పంపించినట్లు సీఐ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గౌరారం పోలీస్ స్టేషన్లో మంగళవారం ఎస్సై కరుణాకర్ రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు. నాందేడ్ పట్టణానికి చెందిన విజయ్ బాలేరావ్ గత కొంతకాలంగా వర్గల్, తూప్రాన్ తదితర ప్రాంతాలలో నిషేధిత గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం తమకు చేరిందని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వర్గల్ శివారులో ఎస్సై కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో సిబ్బంది తనిఖీలు చేపట్టగా, అరిగే ఆంజనేయులు, తుమ్మల ప్రశాంత్, మామిడి నికిత్ రెడ్డి అనుమానాస్పదంగా వారి కంటపడ్డారు. దీంతో వారిని పట్టుకొని బైకులలో వెతకగా, 93 గ్రాముల నిషేధిత గంజాయి దొరికింది. దీంతో వారి వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పట్టుబడ్డ పలువురిని రిమాండ్ కు పంపించినట్లు సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. మరో వ్యక్తి అక్కడి నుండి పరారు కాగా, నిషేధిత గంజాయి విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన వివరించారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానం చేరుకోవాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. విద్యార్థులకు సూచించారు



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఒకే తరగతి గదిలో కూర్చబెట్టి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగితేలుసుకున్నారు. అప్పటికే 10,తరగతిలో ఉపాధ్యాయుడు సోషల్ స్టడీస్ బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైన వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం, మండలప్రత్యేక అధికారి వెంకటనారాయణ, ఎంపిడివో సాజిదా బేగం, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కొటయ్య, నాగేశ్వరావు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక మోడల్ స్కూల్‌లో మహిళల రక్షణపై అవగాహన



**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాక మోడల్ స్కూల్ విద్యార్థినిలకు తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీటీమ్ బృందం ఆధ్వర్యంలో మహిళ రక్షణ చట్టాలు, సైబార్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, గంజాయి ఇతర మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ లతీఫ్ మాట్లాడుతూ అపరిచితుల ఫోన్ కాల్స్‌కు స్పందించకూడదని, అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరస్తులు పంపే లింకులు క్లిక్ చేయవద్దని, సైబర్ మోసాలకు గురైతు వెంటనే 1930కు సమాచారం అందించాలన్నారు.మహిళల రక్షణకు చట్టాలు, పోక్సో చట్టాలు, బాల్య వివాహాలు పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ప్రభావాలు, మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, డయల్ 100 ప్రాముఖ్యత, సెల్ఫ్ కాన్ఫిడిన్స్, సెల్ఫ్ డిఫెన్స్ తదితర అంశాలపై మాట్లాడారు.భరోసా సెంటర్, స్నేహిత మహిళ సెంటర్ అందించే సేవల గురించి వివరించారు. మహిళలు వేధింపులు ఎదుర్కొంటే, గృహహింసకు గురైతే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళ సపోర్ట్ సెంటర్ 8712667435 లకు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞ శ్రీ, అధ్యాపకులు, షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, మహిళ కానిస్టేబుల్, కానిస్టేబుల్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# లింగన్న ప్రవీణ్ రెడ్డికి ఒయు డాక్టరేట్ పట్టా

### రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణ చేతుల మీదుగా డాక్టర్ పట్టా

**ప్రజాపక్షం/కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన ప్రవీణ్ రెడ్డి ది రైతు కుటుంబం. సాధించాలనే తపన ఉంటే విజయం తప్పక చేకూరుతుంది అని వివేకానంద స్వామి తెలిపిన సూక్తిని అమలు చేయాలనే తపనతో ఉన్నత విద్యను అభ్యసించాలన్న మక్కువతో ఉస్మానియా యూనివర్సిటీలో చేరిన ప్రవీణ్ రెడ్డి ప్రభుత్వ పాలన శాస్త్రంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ఏ కే స్టడీ ఆఫ్ జిహెచ్ఎంసి అనే అంశంపై పరిశోధన చేసి గౌరవ డాక్టరేట్ పొందారు. ఈనెల 19న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి నారాయణ్ చేతుల మీదుగా డాక్టర్ పట్టా లింగన్న గారి ప్రవీణ్ రెడ్డి అందుకున్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండలంలోని తిమ్మాపూర్‌లో గత నాలుగు రోజుల క్రితం డెంగీ వ్యాధితో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను గజ్వేల్ మాజీ ఎంఎల్‌ఏ నర్సారెడ్డి మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## రేగోడ్‌లో ఆరడుగుల ఏకశిలా వృద్ధి వినాయకుడు



**ప్రజాపక్షం/రేగోడ్ :** మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన వినాయకుని ఆలయం ముస్తాబయింది ఆరడుగుల ఏకశిలా వృద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ వినాయకుడు 500ఏండ్ల కిందట ప్రతిష్ఠించి ఉండోవచ్చని గ్రామస్తులు అంటున్నారు వినాయకుని ఆలయం పక్కనే సంస్కృతంలో చెక్కబడిన శిలాఫలక దర్శనమిస్తుంది ఆలయానికి సమీపంలో ఉర కుంట జలాశయం ఉంది ఆలయం రేగోడ్ గ్రామానికి ఈశాన్య దిశలో ఉండడం తో పండితులు ఈ అలయంలోని వినాయకుడు వృద్ధి వినాయకుడిగా కొలుస్తారు వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజులు పాటు ఆలయం వద్ద నిత్య అన్నదానం ప్రత్యేక పూజలు తోపాటు ఆలయం వద్ద ఏర్పాటు చేసే గణేష్ మండపంలో గణపతి గ్రామంలోని వినాయకుల నిమజ్జనం అనంతరం నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది అన్నారు ఇ ఈ ఆలయానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు

## మంజీరాలో గల్లంతైన యువకుడి మృతదేహం

**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలంలోని యనగండ్ల గ్రామానికి చెందిన దుర్గేష్ (30) వారం రోజుల క్రితం గ్రామ శివారులో చేపల వేటకు వెళ్ళి మంజీరా నదిలో గల్లంతయ్యాడని తెలిపారు. మంగళవారం ఉదయం కోనాపూర్ గ్రామానికి చెందిన రైతులు మంజీరా సమీపంలోని పొలాల వద్దకు వెళుతుండగా మంజీరా నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించిందని తెలిపారు. దీంతో రైతులు కొల్చారం పోలీసులకు సమాచారం అందించారు. గల్లంతయిన దుర్గేష్ కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని దుర్గేశ్ మృతదేహముగా గుర్తించారు. మృతుని భార్య శైలజ, ఇద్దరు కుమారులు, వృద్ధులైన తల్లి దండ్రులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐఎస్ నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారని కొల్చారం ఎస్ఐ తెలిపారు.



# యూరియా సరఫరాలో బిజెపి, కాంగ్రెస్‌ల వైఫల్యం



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** బిజెపి, కాంగ్రెస్ పార్టీలు యూరియా సరఫరాలో వైఫల్యం చెందినవి అని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, సారయ్య, సోమిరెడ్డి, కొండం రవీందర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎరువుల అంశంపై మంత్రుల వ్యాఖ్యలు చూస్తే ప్రభుత్వం చేతులు ఎత్తిసేనట్టుగా ఉందని గతంలో కేసీఆర్ హయాంలో ముందస్తు ప్రణాళికలు ఉండేవని, రైతులకు యూరియా సమస్య రాకుండా పది ఏండ్లు చూశారని, ఎండాకాలంలోనే సమీక్షలు జరిగేవని, బఫర్ స్టాక్ అందుబాటులో ఉండేదన్నారు.కేసీఆర్, మంత్రులు స్వయంగా పర్యవేక్షణ చేసేవారని, రైతుల పట్ల కేసీఆర్‌కు ప్రేమ ఉండడం వల్లనే తాపత్రయ పడ్డారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు.రైతులకు యూరియా ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు రేవంత్‌రెడ్డిని ఒక్క మాట అననిస్తేలేదని బిజెపి పార్టీ రాష్ట్రంలో బిజెపి ప్రతిపక్ష పార్టీ అన్న విషయం మర్చిపోయిందని ఏద్దేవా చేశారు. బీజేపీ ఎంపీ యూరియా తేవడంలో ఫెయిల్ అయ్యాడని, రైతుల కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుంటే బీజేపీ నిమ్మకునిరెత్తనట్టుగా ఉందని మండిపడ్డారు.నియోజకవర్గ పరిధిలోని యూరియా సమస్య చాలా ఉందని, రైతులు రోడ్డు ఎక్కి ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కోల రమేష్, కౌన్సిలర్ అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పర్శరాములు, పొన్నమల్ల రాములు, యాదగిరి, రాము, రవి, రమేష్, సాయి, ఇమ్రాన్, చంటి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

ముందుగా నిర్మించిన లబ్దిదారుడికి ప్రోత్సాహక బహుమతిగా 10 వేలు అందజేత



**ప్రజాపక్షం/బెజ్జంకి :** లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్‌లు అన్నారు. మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద ఎన్నికైన వీరాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదకు సొంతింటి కల సాకారమయ్యేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. అందులో భాగంగా గ్రామానికి పైలేట్ ప్రాజెక్టు కింద 79 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, తన స్వంత ఖర్చుతో నూతన వస్త్రాలతో పాటు 10 వేల రూపాయల ప్రోత్సహక బహుమతి అందించనట్లు దామోదర్ తెలిపారు.నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,గూడెల్లి శ్రీకాంత్,బైర సంతోష్,తిరుపతి,సుధీర్ రావు,చెన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవదాస్, హరీస్, శంకర్, అంజయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జగదేవ్‌పూర్‌లో ఇద్దరు ఆత్మహత్య

* పురుగుల మందు తాగి వృద్ధుడు, ఉరి వేసుకుని వృద్ధురాలు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో వేర్వేరు కారణాలతో ఓ వృద్ధుడు, ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబందించి పోలీసు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పీర్ల పల్లి గ్రామానికి చెందిన మాదబోయిన మల్లయ్య(80) అనే వృద్ధుడు జగదేవ్‌పూర్‌లోనే తిరుగుతూ సాయంత్రం తన స్వగ్రామానికి వెల్లేవాడు సోమవారం సాయంత్రం ఇంటికి వెల్లలేదు. మంగళవారం ఉదయం జగదేవ్‌పూర్‌లో కూరగాయాల మార్కెట్‌లో విగత జీవిగా పడి ఉన్నాడు. ఇది చూసిన గ్రామస్థులు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలంలో పరిశీలించగా అతడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా ధృవీకరించి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ వృద్ధునికి వివాహం కాకపోవడంతో తన సోదరుని కుమారుల వద్ద ఉంటున్నట్లు ఎస్ఐ తెలిపారు. దింతో మానసిక వేదనకు గురైన ఆమే సోమవారం సాయంత్రం తన ఇంట్లోనే దూలానికి ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన 'ఉత్తమ ఉద్యోగి'

**ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట :** కొద్ది రోజుల కిందట ఉత్తమ సేవలను అందిస్తున్నారని అవార్డు అందుకున్న ఓ వ్యక్తి తన ఉత్తమ సేవలను మరింత విస్తరించదానికి తన వద్దకు పనిచేసిన వ్యక్తులు న్యాయపరమైన డబ్బులను అందించాలని వచ్చిన వారివద్ద నుండి లంచం డిమాండ్ చేశారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఎసిబిని ఆశ్రయించిన ఓ బాధితునితో ఆ ఉత్తమ ఉద్యోగి లంచగొండితనం బయటపడింది. వివరాల్లోకి వెళ్తే మద్దూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం పరిధిలో పనిచేసే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ కన్సల్టెంట్ బండ కింది పరుశరాములు ఓ వ్యక్తికి అధికారిక సహాయం కోసం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫైళ్ల చెక్ కొలతను ధృవీకరించి, బిల్లుఆమోదం కోసం ఉన్నత అధికారులకు ఆ ఫైళ్లను పంపడం కోసం 11,500 రూపాయలను మొత్తాన్ని లంచంగా డిమాండ్ చేసి తీసుకుంటున్న తరుణంలో అవినీతినిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ కన్సల్టెంట్ బండకింది పరుశరాములును హైద్రబాద్ నాంపల్లి ఎస్పిఇ మరియు ఎసిబి అదనపు ప్రత్యేక న్యాయమూర్తి హాజరు పరిచినట్లు పిఆర్ అవినీతి నిరోధక బ్యూరో కార్యాలయం అధికారులు తెలిపారు. అలాగే ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఎసిబి అధికారులకు టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని అధికారులు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభకర్ చేతులమీదుగా ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న పది రోజుల్లోనే ఇలా జరగడం చర్చనీయాశంగా మారింది.

## మట్టి గణపతే 'మహా గణపతి'



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** మట్టి గణపతే మహా గణపతి అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.మంగళవారం వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.పూజించేది విగ్నేశ్వరున్నే అని, విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు. విగ్నేశ్వరుని దయతో ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఆ విగ్నేశ్వరుణ్ణి ప్రార్థించారు. ప్రతి ఒక్క ఇంటిలో మట్టి గణపతి ప్రతిమను పూజించాలన్నారు. మట్టి గణపతి పూజించడం ఎంతో శ్రేష్టమని మట్టి గణపతే మహా గణపతి అని చెప్పారు.వినాయక చవితికి మట్టి గణపతులను పూజించాలని, మనం ప్రకృతిని రక్షిస్తే, ప్రకృతి మనల్ని రక్షిస్తుందని, పర్యావరణాన్ని పరిరక్షణతో దేవుణ్ణి పూజించాలని పిలుపునిచ్చారు.నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద యువత పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ లైన్ల విషయంలో, చెరువుల్లో నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## శ్రీ వందన ఆసుపత్రితో అరుదైన వి-బిఎసి డెలివరి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట పట్టణంలోని శ్రీ వందన మెటర్నరీ ఆసుపత్రిలో అరుదైన విబిఎసి డెలివరి చేయడం జరిందని ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ వందన బొజ్జ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వందన మాట్లాడుతూ ఒకసారి మహిళకు మొదటి కాన్పులో సిజేరియన్ అయిన తర్వాత దాదాపుగా రెండవ డెలివరిలో నార్మల్ కాదని ప్రజల్లో అపనమ్మకం ఉందని, కానీ అలాంటి అనుమానాలను పటాపంచలు చేస్తూ నార్మల్ డెలివరీ చేసి నిరూపించడం జరిందిందని అన్నారు. నార్మల్ డెలివరీ విజయవంతంగా పూర్తి చేశామని తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యురాలు వందన తెలిపారు. సిజేరియన్ తర్వాత నార్మల్ డెలివరీ చేయడం వలన ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో, మళ్లీ సిజేరియన్ చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో డాక్టర్ వందన వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అసలు నార్మల్ డెలివరీ చేయరనే అపవాదు ఉందని,కానీ శ్రీవందన ఆసుపత్రిలో రెండు వారాల్లో 7 నార్మల్ డెలివరీలు చేశామని తెలిపారు. తమ ఆసుపత్రిలో అన్ని రకాల కాన్పులు,పెయిన్‌లెస్ నార్మల్ డెలివరీలు,గర్భసంచి ఆపరేషన్లు,ట్యూబెక్టమీ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటి అసిస్టెంట్ రమేష్, స్టాఫ్ మేనేజ్మెంట్ నాగరాజు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.



## తిమ్మాపూర్‌లో పర్యటించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మంగళవారం జగదేవ్‌పూర్ మండలంలోని తిమ్మాపూర్‌లో పర్యటించారు. ఇటీవల డెంగీతో ఇద్దరు మృతి చెందిన సంఘటన విధితమే కాగా గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరం, పారిశుధ్యం పనుల అమలుతీరు, విషజ్వరాలతో అస్వస్థకు గురైన గ్రామస్థులకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. అలాగే జగదేవ్‌పూర్‌లోని కాస్తుర్భా పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెను ప్రకారం భోజనాలు అందించాలని నిర్వహకులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.